క్లుప్తంగా

మాచర్ల ఎమ్మెల్యేగా జూలకంటి ప్రమాణస్వీకారం



రెంటచింతల: 2024 మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన జూలకంటి బ్రహ్మానందరెడ్డి విజయం సాధించారు. శుక్ర వారం అసెంబ్లీ హాల్‌లో మాచర్ల శాసన సభ్యునిగా జూలకంటి ప్రమాణస్వీకారం చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని నారా యణపురం, రైల్వేస్టేషన్ ఏరియా, ఎంఎస్ పేట, అంజనాపురం కాలనీలో శనివారం విద్యుత్ సర ఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ భగ వాన్ నాయక్ శుక్రవారం తెలిపారు. శనివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గం టల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, 11 కేవీ ఫీడర్‌లో విద్యుత్ మరమ్మతులు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

మాచర్లలో...

మాచర్ల: మాచర్ల సబ్‌డివిజన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎ.రామయ్య శుక్రవారం తెలిపారు. ఆయా ప్రాంతాల్లో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, 33 కేవీ రెంటచింతల ఫీడర్, 33 కేవీ అగ్నిగుండాల ఫీడర్, 33 కేవీ పిడు గురాళ్ల ఫీడర్, 33 కేవీ ఎన్ఎస్‌డ్యామ్ ఫీడర్, 33 కేవీ వెల్దుర్తి–2 ఫీడర్, దుర్గి సబ్ స్టేషన్ పరిధిలో 33 /11 కేవీ, మాచర్ల పట్టణం సబ్ స్టేషన్ పరిధిలో 33/11 కేవీ, రైట్ కెనాల్ 33/11 కేవీ, పాలపల్లి ఎన్ఎస్ డ్యామ్ పరిధిలోని 33/11 కేవీ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. వినియోగదారులు గమ నించి సహకరించాలని కోరారు.

విత్తన దుకాణాల్లో తనిఖీలు



దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని పలు ఎరువులు, విత్తనాల దుకాణాల్లో వ్యవసాయ శాఖ అధికారులు శుక్రవారం తనిఖీలు చేప ట్టారు. ఏడీఏ రవికుమార్, స్థానిక ఏవో డి.పాప కుమారిల పర్యవేక్షణలో తనిఖీలు నిర్వహిం చారు. ఎరువులు, విత్తనాల దుకాణాల్లో ఇన్‌వా యిస్లు, సోర్స్ ఆఫ్ సర్టిఫికెట్లు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. సోర్స్ ఆఫ్ సర్టిఫికెట్ లేకుండా ఎవరు విత్తనాలు విక్రయించవద్దని, అనుమతి పత్రాలు లేకుండా విత్తనాలు అమ్మితే చట్టప రమైన చర్యలు తీసుకుంటామని ఏడీఏ చెప్పారు.

27న గోవిందాపురం బల్లకట్టు వేలం

మాచవరం: మండలంలోని గోవిందాపురం నుం చి తెలంగాణాలోని చింతిర్యాల మధ్య కృష్ణాన దిపై బల్లకట్టు నిర్వహణకు ఈ నెల 27న గుం టూరు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో వేలం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో బి.సురేష్ తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల ఉత్త ర్వుల మేరకు 1.04.2024 నుంచి 31.03.2025 వరకు ఏడాది పాటు బల్లకట్టు నిర్వహించుటకు రూ.8 లక్షలుగా నిర్ణయించడం జరిగిందని, ఆసక్తి గల వారు దరావత్తు సొమ్ము రూ.2,67,000 చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని తెలియజేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలం నిర్వహిం చడం జరుగుందని, పాటదారులు ప్రభుత్వ నిబంధనలు అనుసరించి బల్లకట్టు నిర్వహిం చాల్సి ఉంటుందని తెలియజేశారు.

కౌలు కార్డులపై అవగాహన

బయ్యవరం(క్రోసూరు): మండలంలోని బయ్యవరం గ్రామంలోని ఆర్బీకేలో శుక్రవారం కౌలు రైతులకు కౌలు కార్డులపై అవగాహన కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ ఏడాది కౌలు సాగు చేసే ప్రతి రైతు రెవెన్యూ శాఖ ఇచ్చే పం ట సాగు పత్రాన్ని తప్పక పొందాలన్నారు. పం ట సాగు పత్రం వలన పండించిన పంట మద్దతు ధరకు విక్రయించేందుకు వీలుపడు తుందన్నారు. బ్యాంకుల ద్వారా రుణ సదుపా యం, బీమా, పంట నష్టం జరిగినప్పుడు ఇన్ పుట్ సబ్సిడీ అందుతుందన్నారు. కౌలు కార్డులు పొందేందుకు భూ యజమాని పట్టా దారు పాస్‌పుస్తకం జిరాక్స్, 1బి అడంగల్ కాపీ, భూ యజమాని ఆధార్‌కార్డు జిరాక్స్, కౌలు రైతు ఆధార్‌కార్డు జిరాక్స్, కౌలు రైతు పాస్‌పోర్టు సైజు ఫొటోలు–3, దరఖాస్తు ఫారం పూర్తిచేసి వీఆర్వోలకు అందజేయా లన్నారు. ఈ అవకాశాన్ని కౌలు రైతులు సద్వి నియోగపరచుకోవాలన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

సత్తెనపల్లి: గుంటూరు ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సత్తెనపల్లి మండలం కొమెరపూడి గ్రామంలో ఈ నెల 23న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత మెగా సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం నిర్వహించటం జరుగుతుందని ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ గ్రూప్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ కార్తీక్ చౌదరి శుక్రవారం తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో వివిధ వైద్య నిపుణులు వైద్య సేవలు అందిస్తారన్నారు. వివరాలకు 9700012398, 8886911511 నంబర్లలో సంప్రదించాలన్నారు.

యోగా సాధనతో ఆరోగ్యం పదిలం

- పలు పాఠశాలల్లో యోగా దినోత్సవం
- ఉత్సాహంగా యోగాసనాలు వేసిన విద్యార్థులు



నారాయణపురం యోగా విజ్ఞాన కేంద్రంలో యోగా సాధన చేస్తున్న దృశ్యం

దాచేపల్లి : యోగా ప్రతి ఒక్కరు సాధన చేసి ఆరోగ్యం పదిలం చేసుకోవాలని యోగా గురువు అంబటి చల మయ్య అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం శుక్ర వారం జరుపుకున్నారు. నారాయణపురంలోని యోగా విజ్ఞాన కేంద్రంలో జరిగిన యోగా దినోత్సవ వేడుకల్లో స్థానికులతో యోగా సాధన చేయించారు. ఈ సందర్భంగా యోగా గురువు చలమయ్య మాట్లా డుతూ యోగా చేయటం వలన మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందని, దీర్ఘకాలిక రోగాలు కూడా నయం అవుతాయని చెప్పారు. పలు ప్రభుత్వ పాఠ శాలల్లో కూడా విద్యార్థులతో యోగా సాధన చేయిం చారు. ఈ కార్యక్రమాల్లో స్థానికులు గాదె రామకృష్ణా రెడ్డి, నర్రా పుల్లయ్య, చిట్టిప్రోలు అమరలింగేశ్వ రరావు, కొగంటి శివన్నారాయణ, యర్రంశెట్టి గోపి నాథ్, స్వాకి కనకరత్నం పాల్గొన్నారు.

యోగాతోనే పరిపూర్ణమైన ఆరోగ్యం

రెంటచింతల: ప్రతి రోజు యోగాసనాలు వేయడం ద్వారా పరిపూర్ణమైన ఆరోగ్యం పొందవచ్చునని ఎంపీ డీవో పెదప్రోలు శంకర్‌రావు అన్నారు. శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకుని స్థానిక నజీరుద్దీన్ చెరువు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు, అధికారులతో ఆయన యోగాసనాలను వేయించి యోగా ప్రాముఖ్యతను వివరించారు. యోగా అనేది భారతదేశంలో ఉద్భవించిన పురాతన భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక అభ్యాసనం అని అన్నారు. ప్రతిరోజు దిన చర్యలో యోగా ఒక భాగం కావాలని యోగా చేయడం ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రతి రోజు యోగా, సూర్య నమస్కారాలు చేయడం వలన శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటార న్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో–2 వై.శివనాగేశ్వ రరావు, ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సింహాద్రి మోహన్, ఏపీవో జి.జయచంద్ర కుమార్, ఉపాధి హామీ పథకం సిబ్బంది సీహెచ్ నాగ రాజు, వి.విజయకుమారి, ఎ.చిన్న కోటేశ్వరరావు, విద్యాసాగర్, కె.నాగ మల్లేశ్వరి పాల్గొన్నారు.

మాచర్లలో యోగా దినోత్సవం

మాచర్ల: అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్క రించుకుని సివిల్ కోర్టులో శుక్రవారం యోగ దినోత్సవాన్ని అడిషనల్ సివిల్ జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భం గా జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగా సాధన చేయడం వల్ల మానసిక ఉల్లాసం, శారీరక రుగ్మతలకు దూరంగా ఉండవ చ్చన్నారు. యోగా మాస్టారు, రామకృష్ణ సేవా సం స్థ అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి, యోగాసనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం లో ప్రభుత్వ ప్లీడర్ గౌస్‌బాషా, ఆక్స్‌ఫర్డ్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



మాచర్లలో యోగా దినోత్సవంలో సివిల్ జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్

కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో...

పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో యోగా దినోత్సవ వేడుకలు జరిగాయి. యోగా వల్ల కలిగే ప్రయోజనాల గురించి స్కూల్ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా, సదా శివరాజ్, హరీష్‌చంద్ర, ప్రిన్సిపాల్ హనుమంతరావులు వివరించారు. యోగా చేయడం వల్ల జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గౌరి, నాగజ్యోతి, బాజీ, లక్ష్మీరెడ్డి, వ్యాయామ ఉపా ధ్యాయులు అంజీనాయక్, సిబ్బంది పాల్గొన్నారు.



యోగాసనం వేస్తున్న ఎంఈవో–2 శివనాగేశ్వరరావు



విద్యార్థులకు యోగాసనాలపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో పి.శంకర్‌రావు

ఎస్‌కేబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...

యోగా దినోత్సవాన్ని ఎస్‌కేబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ లక్ష్మీకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. లక్ష్మీకుమారి యోగా ప్రయోజనా లను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో...

ఎస్‌కేబీఆర్ గ్రౌండ్‌లో బీజేపీ నాయకులు, ఆర్ఎస్ఎస్ నాయకులు యోగా దినోత్సవ వేడుకలు జరిపారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కునిశెట్టి వెంకటేశ్వర్లు, నాయ కులు సురేష్, శ్రీనివాస్ యోగా వల్ల కలిగే ప్రయోజ నాలు వివరించారు. యోగాసనాలు వేశారు.

దోమల నివారణతోనే మలేరియా దూరం

రెంటచింతల: మన నివాస పరిసర ప్రాంతాలలో దోమల నివారణతోనే మలేరియాను దూరం చేయవచ్చునని మెడికల్ ఆఫీసర్ కె.ప్రదీప్‌కుమార్ రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ ఆరోగ్య పర్యవేక్ష కులు సీహెచ్ అంకమ్మరావు అన్నారు. పల్నాడు జిల్లా మలేరియా అధికారి కె.రవి రత్నాకర్ ఆదేశాల మేరకు జూన్ 1 నుంచి 30 వరకు నిర్వహించనున్న మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు పురస్కరిం చుకుని శుక్రవారం రెంటచింతల పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నివాస పరిసరాలలో నీరు నిల్వ ఉం డటంతో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉంటుం దన్నారు. దోమల కారణంగా మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా, మెదడువాపు తదితర వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ కచ్చితంగా దోమ తెరలు, కిటికీలకు మెష్‌లను వాడాలని సూచించారు. పాత టైర్లు, కొబ్బరి బొండాలు ఇం ట్లో ఉండకుండా దూరంగా పడవేయాలన్నారు. ప్రతి శుక్రవారం కచ్చితంగా డ్రైడేగా పాటించాల న్నారు. జ్వరం వచ్చినప్పుడు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది మహేష్‌బాబు, డి.సీతారామిరెడ్డి, ఆరోగ్య కార్య కర్తలు ప్రమీల, విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మలేరియా మాసోత్సవాలలో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ఆరోగ్య సిబ్బంది

కొత్తపల్లిలో ఏరువాక పౌర్ణమి

మాచర్ల రూరల్: ఆరుగాలం శ్రమించే అన్నదాత పొలాలకు పయనమై సేద్యానికి నిమగ్నమయ్యే సమయంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలంటూ ఏరువాక పండుగను శుక్రవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రైతులు ఘనంగా నిర్వహించారు. బీడువారిన భూములపై వాన జల్లులు కురిపించి వ్యవసా యాన్ని పండుగలా చేయాలని రైతులు గ్రామం లోని వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. అనంతరం నీటి చెంబులతో రైతులందరూ డప్పు వాయిద్యా లతో, వేద మంత్రాల మధ్య వ్యవసాయ యంత్ర సామగ్రిని తీసుకుని వారి వారి పొలాల్లో నీటిని చల్లి వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ ఓరుగంటి జయప్రకా ష్‌రెడ్డి, రైతులు పాశం శ్రీనివాసరెడ్డి, పచ్చిపాల పెద సోమయ్య, ఆరికట్ల అంజిరెడ్డి, అప్పిరెడ్డి, దగ్గుల భాస్కర్‌రెడ్డి, మాధవరెడ్డి, సుబ్బయ్య, బాలిరెడ్డి, జయభారత్‌రెడ్డి తదితరులున్నారు.



కొత్తపల్లిలో ఏరువాక సందర్భంగా పొలాలకు డప్పు వాయిద్యాలతో వెళ్తున్న రైతులు

సాగు ప్రశ్నార్థకమేనా...



ఎండిపోతున్న పత్తి పంట



వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతన్న

- ముఖం చాటేసిన వరుణుడు
- ఎండిపోతున్న పంట పొలాలు

మాచర్ల రూరల్: రుతుపవనాలు అనుకున్న సమ యానికంటే ముందుగానే చిరుజల్లుల రూపం లో వచ్చి అన్నదాత కళ్లల్లో ఆనందాన్ని తీసుకొ చ్చాయి. వర్షాలు సమయానికే పడతాయని వాతావరణ శాఖాధికారులు తెలియపర్చటంతో రైతులు ముందస్తు పంటలకు నడుం బిగిం చారు. జూన్ మొదటి వారంలోనే 1, 2 రోజుల పాటు వర్షాలు కురవటంతో రైతన్నలు పత్తి పం ట సాగుకు శ్రీకారం చుట్టారు. వరుణదేవుడిపై ఆశలతో సాగుకు సమయాత్తమవుతున్న రైత న్నల్లో ఆందోళన మొదలైంది. మొదటి వారంలో అడపాదడపా వర్షాలు కురిసి నేటికి 20 రోజులు దాటుతున్నా ఒక్క చుక్క వర్షపు నీరు లేకపోవ టమే కాకుండా వేసవి కాలాన్ని మరిపించేలా వడగాడ్పులు వీస్తుండటంతో అన్నదాతలు ఆం దోళన చెందుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారం భమై నెల రోజులు దాటుతున్నా సకాలంలో వర్షాలు కురవక, కురిసిన కొద్దిపాటి వర్షాలపై ఆధారపడి వేసిన పత్తి పంటలు, నీరు లేక ఎండి పోతున్న పరిస్థితిని చూసి రైతులు తీవ్ర ఆందోళ నలో ఉన్నారు. డివిజన్ పరిధిలో సుమారు 6 వేల హెక్టార్లలో పత్తిని సాగుచేసే అవకాశముం డగా, ముందస్తు పత్తి పంటను 1500 హెక్టార్లలో సాగు చేసినట్లు వ్యవసాయాధికారులు చెబుతు న్నారు. అడపాదడపా కురిసిన వర్షాలు వాతావ రణ శాఖాధికారులు అందించిన సమాచారంపై ఆశలతో సాగుకు సమాయత్తమైన రైతన్నలు వర్షాలు లేక ఎండిపోతున్న పంటను చూసి తట్టు కోలేక తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారు. దుక్కి దున్ని విత్తనాలు కొనుగోలు చేసి, నాటిన ఖర్చులను లెక్కించుకుంటూ ఈ నష్టాల నుంచి ఎలా గట్టెక్కాలంటూ ఆలోచనలో పడ్డారు. గత ప్రభుత్వంలో పీఎం కిసాన్‌తో పాటు, రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం అందిం చేవారు. ఈ సారి ఖరీఫ్ ప్రారంభమైనా నేటికీ ఏ ఒక్క రుణం అందించకపోవటంతో వారు మరింత ఆందోళన చెందుతున్నారు.

మిట్టగుడిపాడు గ్రామంలో అరటి పంట ధ్వంసం

రెంటచింతల: మండల పరిధిలోని మిట్టగుడి పాడు గ్రామంలో శుక్రవారం కొందరు వ్యక్తులు సాగులో ఉన్న అరటి పంటను ధ్వంసం చేసిన ఘటన జరిగింది. రెంటచింతల గ్రామానికి చెం దిన సోము శివారెడ్డి సాగు చేస్తున్న అరటి పం టను మిట్టగుడిపాడు గ్రామానికి చెందిన ఆరిక ట్ల సతీష్‌రెడ్డితో పాటు మరికొందరు వ్యక్తులు కలిసి ధ్వంసం చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ ఎం.ఆంజనేయులు ధ్వంసం చేసిన అరటి పంటను పరిశీలించి బాధితుడి నుంచి వివరాలు సేకరించారు. సోము శివారెడ్డి సాగు చేస్తున్న భూమిలో సతీష్‌రెడ్డికి చెందిన 30 సెంట్ల భూమి కలిసి ఉందని దీంతో అరటి పంటను ధ్వంసం చేసినట్లు ఎస్ఐకు వివరిం చాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి



రాజుపాలెం: ప్రతి గ్రామంలో 6 నుంచి 14 ఏళ్ల వయస్సు గల పిల్లలు పాఠశాలలోనే ఉండా లని, బడి బయట ఉండరాదని ఎంఈవో మల్లిఖార్జున శర్మ తెలిపారు. మండల కేంద్రం లోని మండల విద్యావనరుల కేంద్రంలో 'నేను బడికి పోతా' కార్యక్రమంపై మండల స్థాయి అధికారులు, ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ కొం త మంది చిన్నారులు అక్కడక్కడ బాల కార్మి కులుగా మారుతున్నారని, అలాంటి వారిని గుర్తించి బడికి వచ్చే విధంగా చర్యలు చేప ట్టాలని తెలిపారు. బడిఈడు పిల్లలందరు తప్పనిసరిగా పాఠశాలలోనే ఉండాలని.. నేటి నుంచి జూలై 12వ తేదీ వరకు 'నేడు బడికి పోతా' కార్యక్రమం ప్రతి రోజు నిర్వహిం చాలని సూచించారు. ఇప్పటికే గ్రామ, మం డల స్థాయి కమిటీలు జరిగాయని, ఈ కమి టీలు ప్రతి గృహాన్ని సందర్శించి బడిఈడు పిల్లలు బడిలో ఉన్నారా, బడి బయట ఉన్నారా అని నిర్ధారిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ ప్రసాద్, ఎంఈవో–2 నరసింహారావు, జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో నమోదవుతున్న డయేరియా కేసులు

దాచేపల్లి : మండలంలోని కేసానుపల్లి గ్రామంలో డయేరియా ప్రబలింది. డయేరియా బారిన పడిన బాధితులు ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్‌లో చికిత్స పొందుతున్నారు. వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురైన బాధితులు. కేసానుపల్లి ఎస్సీ కాలనీకి చెందిన వినుకొండ కోటయ్య, వినుకొండ అవ్వమ్మ, పేరుపాగు జగన్, వంగూరి నాగమ్మ, చెట్టిపాగు కోటయ్య, శ్రీపతి మేరి, ఇం జమూరి కమలమ్మ, శ్రీపతి భాస్కర్‌రావు, విను కొండ రిషి, చెట్టిపాగు ప్రణతి, వినుకొండ రత్నబాబు, మీసాల మౌనికతో పాటు బీసీ కాల నీలో నలుగురు, దాచేపల్లిలో మరో ముగ్గురు డయే రియా బారిన పడ్డారు. వీరిలో వినుకొండ కోటయ్య ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉండ టంతో పిడుగురాళ్లలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. పేరుపాగు జగన్, వం గూరి నాగమ్మ, వినుకొండ అవ్వమ్మ పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉంది. బీసీ కాలనీకి చెందిన ఉల్లేరు లింగమ్మ కూడా డయేరియాతో ఇబ్బంది పడుతుంది. దాచేపల్లిలో కూడా డయేరియా కేసులు నమోదు అవుతున్నాయి. కలుషితమైన నీరు తాగటం వలనే డయేరియా బారిన పడినట్లు ప్రభుత్వ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. మురుగు కాలువలు అధ్వానంగా ఉండటం, తాగు నీరు నిల్వ చేసే ట్యాంకులను శుభ్రం చేయకపోవ టం వలనే తాగునీరు కలుషితం అయ్యిందని బాధి తులు చెబుతున్నారు.



చికిత్స పొందుతున్న పేరుపాగు జగన్



చికిత్స పొందుతున్న వినుకొండ అవ్వమ్మ

డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలు

దాచేపల్లి : మండలంలోని కేసానుపల్లి గ్రామంలో డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ అధికా రులు శుక్రవారం పర్యటించారు. ఎస్సీ కాలనీలో పర్యటించి డయేరియా బాధితుల వివరాలను సేకరించారు. డయేరియా బాధితులకు ప్రాథమిక చికిత్స అందించారు. ప్రైవేట్ హాస్పిటల్స్ చికిత్స పొందుతున్న బాధితుల వివరాలను కూడా సేకరిం చి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, బీసీ కాలనీల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ వైద్యులు ఇమ్మడిశెట్టి అమూల్య, మధు ఆరోగ్య సిబ్బంది శిబిరాల్లో బాధితులకు వైద్య సేవలు అందించారు. డయేరియా ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరిం చారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఎస్.వెంకటే శ్వర్లు, ఏఈ అంగడి సోమయ్య, ఎంపీడీవో వెంకట రమణ, ఈవోపీఆర్డీ జోషిరాజు, సర్పంచ్ శ్రీపతి ప్రసాద్, ఎంపీటీసీ చెట్టిపాగు ఏసుదాసు తదిత రులు గ్రామంలో పర్యటించారు. యుద్ధప్రతిపా దికన మురుగు కాలువల్లో పూడిక తీయించి బ్లీచింగ్ చల్లారు. మంచినీటి ట్యాంక్‌లను శుభ్రం చేయిం చారు. డయేరియా బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు కాలనీ వాసులు తాగే బోరు, ట్యాంక్ నుంచి శ్యాంపిల్స్ సేకరించారు. డయేరియా ప్రబలకుండా తగిన చర్యలు తీసుకు న్నామని ఎంపీడీవో చెప్పారు.



కేసానుపల్లిలో తాగునీరు శ్యాంపిల్స్ సేకరిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు



కేసానుపల్లి వైద్య శిబిరంలో డయేరియా బాధితులకు వైద్య సేవలు అందిస్తున్న దృశ్యం

జల్ జీవన్ మిషన్ పనులు ప్రారంభం

బొల్లాపల్లి/బెల్లంకొండ: జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా ఇంటింటికీ మంచినీటి కుళాయిల ఏర్పాటు పనులు మండలంలోని వెంకటాయపాలెం గ్రామంలో శుక్ర వారం ప్రారంభమయ్యాయి. గ్రామంలోని ఆశ్రమం రోడ్డులో ఉన్న మంచినీటి బోరు నుంచి ముందుగా పైపులైన్ నిర్మించేందుకు గ్రామంలోని టీడీపీ, జన సేన నాయకులు పనులను ప్రారంభించారు. అక్కడి నుంచి పైప్‌లైన్ ద్వారా గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంక్‌కు నీటిని సరఫరా చేసి, ఇంటింటికీ కుళా యిలు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశాల మేరకు గ్రామం లోని మంచినీటి ఎద్దడిని నివారించేందుకు జల్ జీవన్ మిషన్ ద్వారా సుమారు రూ.42 లక్షలతో పను లను చేపట్టినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమణ తెలి పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మేకం భాస్కరరావు, గ్రామ నాయకులు మేకం యల్లమంద రావు, శ్రీరామమూర్తి, భుక్యా నాగమ్మబాయి, శ్రీను నాయక్, చిన్న ఎల్లయ్య, చందు కోటేశ్వరరావు, కొలగాని వెంకటేశ్వరరావు, మెరుగు ఏడుకొండలు, నూకల కోటేశ్వరరావు, తోట రామకృష్ణ పాల్గొన్నారు.



భక్తాంజనేయస్వామికి అభిషేకాలు

సత్తెనపల్లి: వర్షాభావ పరిస్థితులు తొలగి సకాలంలో వర్షాలు కురిసి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో లోకకల్యాణం కోసం పట్టణంలోని మహా రాష్ట్ర వీధిలో వేంచేసి యున్న భక్తాంజనేయస్వామి దేవస్థానంలో స్వామి వారికి జ్యేష్ఠ మాస పూర్ణిమ సందర్భంగా శుక్రవారం అభిషేకాలు నిర్వహిం చారు. 108 కలశాలతో స్వామి వారికి పంచామృత సహిత విశేష జలాభిషేకం, వరుణయాగం చేప ట్టారు. ఆలయ అర్చక స్వామి శ్రీమాన్ వేదాంతం విజయ నరసింహాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం నుంచి విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, మం టపారాధన, పంచామృత సహిత అష్టోత్తర శత కలశ జలాభిషేకం, వరుణయాగం నిర్వహించారు. అనం తరం స్వామి వారి దివ్య దర్శనం, నీరాజనం, మం త్రపుష్పం చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



మాదలలో ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్

మాదల(ముప్పాళ్ళ): ఐసీడీఎస్, సత్తెనపల్లి ప్రాజెక్ట్ పరిధిలోని ఇరుకుపాలెం సెక్టార్ మాదల గ్రామం లోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐదేళ్లు నిండిన చిన్నా రులకు ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ కార్యక్రమం శుక్ర వారం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ఇరుకుపాలెం సెక్టార్ సూపర్‌వైజర్ జి.జయలక్ష్మి పాల్గొని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు, గర్భిణులకు, తల్లులకు అందిస్తున్న సేవలు గురించి వివరించారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్ల లను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రానికి పంపిం చాలని, పిల్లల సమగ్రాభివృద్ధికి ఈ కేంద్రాలు దోహదపడతాయని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న వారిని పాఠశాలలో చేర్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు వీరమ్మ, అన్నపూర్ణ, అంజమ్మ, అనురాధ, వీరకుమారి, శాం తి, సుధారాణి, ఆయాలు పాల్గొన్నారు.



ప్రీ గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో చిన్నారులు

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

సత్తెనపల్లి: అప్పుల బాధ తాళలేక రైతు బలవన్మరణానికి పాల్పడిన ఘటన పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం అబ్బూరు గ్రామంలో శుక్రవారం జరిగిం ది. వివరాలు ఇలా ఉన్నాయి. అబ్బూరు గ్రామానికి చెందిన ధూళిపాళ్ల బ్రహ్మయ్య (47) శుక్రవారం తెల్లవారుజామున ఇంటి నుంచి బయటకు వెళ్లి ఎంత సేపటికీ రాలేదు. ఈ క్రమంలో ఇంటి వెనుక పొలంలో బ్రహ్మయ్య అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని కుటుంబ సభ్యులు గమనించారు. సమీ పంలో గడ్డి మందు డబ్బా ఉంది. దీంతో హుటాహుటిన బ్రహ్మయ్యను సత్తెన పల్లిలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ బ్రహ్మయ్య మృతి చెందాడు. మృతుడికి భార్య భువనేశ్వరి, కుమారులు శేఖర్, పవన్‌లు ఉన్నారు. బ్రహ్మయ్యకు సొంత పొలం ఎకరం ఉండగా మరో ఐదు ఎకరాలు కౌలుకు తీసుకుని 20 ఏళ్ల నుంచి సాగు చేస్తున్నాడు. ఈ క్రమంలో రూ.20 లక్షల వరకు అప్పులయ్యాయి. అప్పులు తీర్చే మార్గం కనిపించక పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బ్రహ్మయ్య మృతదేహానికి సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించి సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.